

## మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం నిర్వహించారు.

W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

24-9-2025



05

# పాస్ పుస్తకాలు ఇస్తామని దోపిడీ

## కోట్లలో వసూల్ చేసిన ముఠా

నకిలీ పాస్ పుస్తకాలు తయారీ.. రైతులకు ఇస్తున్న ముఠా సభ్యులు ఐదుగురుని అరెస్ట్ చేసిన కూసుమంచి పోలీసులు

భూ సమస్యలను పరిష్కరిస్తామని, భూమి పాస్ పుస్తకాలు ఇస్తామని చెప్పి అమాయక రైతుల వద్ద నుంచి కోట్ల రూపాయలను దండుకుని నకిలీ పాస్ పుస్తకాలు ఇస్తున్న ముఠా పోలీసులకు పట్టుబడింది అమాయక రైతులను ప్రభుత్వపెద్దల పేర్లు చెప్పి... కోట్లు వసూలుచేసిన ముఠా గుట్టును కూసుమంచి పోలీసులు రట్టు చేశారు. ఇందుకు సంబం ధించిన వివరాలను కూసు మంచి ఎస్ఐ నాగరాజు మీడియాకు తెలిపారు. మంగళ వారం కూసుమంచి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూసుమంచి మండ ౕలం జక్కేపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో పాటు బయ్యారం, పాల్వంచ, సారపాక చెందిన నలుగురితో పాటు నకిలీ పాస్ పుస్తకాలు చేసిన ఖమ్మంకు చెందిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

నిందుతుల నుండి టీఎస్28 కె 8811 మహింద్రా థార్ కారు, టీజీ 28 3779 గల ఇర్టిగా కారు రెండు కార్లు,10 నకిలీ పట్టాదారు పాస్ బుక్స్ స్వాదినం చేసుకునట్లు తెలిపారు. జక్కేపల్లి గ్రామానికి చెందిన కొత్త జీవన్ రెడ్డి, గార్ల బయ్యారం, మహబూబాద్ జిల్లా ప్రస్తు తం సాయిగణేష్ నగర్, ఖమ్మంలో ఉంటున్న కొండూరి కార్తీక్, టిచర్స్ కాలనీ, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చెందిన పారిపత్తి సాయి కుశాల్, ఇందిరా నగర్ కాలనీ, లక్ష్మీదేవిపల్లి చెందిన జక్కపల్లి వరప్రసాద్ లను అరెస్టు చేసినట్లు తెలిపారు.

కూసుమంచి, మహా


02

## దేవి ప్రియకు అండర్-15 మహిళా క్రికెట్ ప్రాబబుల్స్‌లో చోటు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం తాటి గూడెం గ్రామానికి చెందిన రామటెంకి దేవి ప్రియ తెలంగాణ అండర్-15 మహిళ క్రికెట్ ప్రాబబుల్ జట్టుకు ఎంపికయింది. దీంతో కరకపోవడం మండలం తాటి గూడెం గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది.


05

## సింగరేణి కాంటాక్ట్ కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

మణుగూరు మండలంలో టీజీ ఎండీసీ ఆధ్వర్యంలోని ఇసుక రాంపుల నిర్వహణ ఇష్టారాజ్యంగా మారిందని స్థానికులు ఆరోపిస్తు న్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇసుక లారీలు నిర్లక్ష్యంగా రాకపోకలు సాగిస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రవాణా క్రమాన్ని నియంత్రించడానికి సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టకపోవడంతో ఇసుక రాంపుల రవాణా అక్రమాలకు వేదికగా మారిందని రాజకీయ పార్టీల నేతలు ఆరోపణలు చేస్తున్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 23 మహా: నేలకొండపల్లి సమీపం లోని కొరటేను మూలమలుపు వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. కొరట్ల గూడెం గ్రామానికి చెందిన బచ్చలకూరి మనోజ్ (18), సన్నీ ప్రసాద్ (17) ద్విచక్ర వాహనంపై నేలకొండపల్లి నుండి స్వగ్రామమైన కొట్లగూడెంకు ద్విచక్ర వాహనం పై వెళుతుండగా మార్గమధ్యంలో గల కొరటేను మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న మరొక ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.


07

## మణుగూరులో ఇష్టారాజ్యంగా ఇసుక రాంపుల నిర్వహణ

మణుగూరు మండలంలో టీజీ ఎండీసీ ఆధ్వర్యం లోని ఇసుక రాంపుల నిర్వహణ ఇష్టా రాజ్యంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇసుక లారీలు నిర్లక్ష్యంగా రాకపోకలు సాగిస్తుండడంతో ప్రజలు భయభ్రాం తులకు గురవుతున్నారు. రవాణా క్రమాన్ని నియం త్రించడానికి సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టకపోవడంతో ఇసుక రాంపుల రవా ణా అక్రమాలకు వేదికగా మారిందని రాజకీయ పార్టీల నేతలు ఆరోపణలు చేస్తున్నారు.

FOLLOW: @ANNTELUGU
24-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు




# దేవి ప్రియకు అండర్-15 మహిళా క్రికెట్ ప్రాబబుల్స్‌లో చోటు

మణుగూరు/కరకగూడెం, మహా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామానికి చెందిన రామటెంకి దేవి ప్రియ తెలంగాణ అండర్–15 మహిళ క్రికెట్ ప్రాబబుల్ జట్టుకు ఎంపికయింది. దీంతో కరకపోవడం మండలం తాటి గూడెం గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. చదువుతో పాటు క్రికెట్‌లోనూ ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగుతున్న దేవి ప్రియ ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు హనుమంతరావు, ఉమామహేశ్వరిలు మంగళవారం సంతోషం వ్యక్తం చేశారు. దేవి ప్రియ తండ్రి హనుమంతరావుకు చిన్ననాటి నుంచే క్రికెట్‌పై ఆసక్తి ఎక్కువ. పట్టుదలతో పోటీ పరీక్షల్లో రాణించి ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలో చేరినా, క్రికెట్‌పై ఉన్న మక్కువ మాత్రం తగ్గలేదు. ఆ కలను తన కుమార్తె ద్వారా నెరవేర్చాలని నిర్ణయించుకున్న ఆయన, దేవి ప్రియను క్రికెట్ వైపు మళ్లించారు. తండ్రి ప్రోత్సాహంతో హైదరాబాద్‌లో నిర్వహించిన సెలక్షన్ ట్రయల్స్‌లో పాల్గొన్న దేవి ప్రియ, ప్రతిభతో ఎంపిక అయ్యింది. ఈ సందర్భంగా క్రికెట్ హెడ్ కోచ్ సురేందర్ రెడ్డి, కోచ్‌లు వెంకట్ యాదవ్, బుచ్చిబాబు, రంజీ కోచ్ ఇర్ఫాన్ లు ఆమె ప్రతిభను ప్రశంసించారు. కరకగూడెం మండలానికి, భద్రాద్రి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. దేవి ప్రియ ఎంపిక పట్ల భద్రాద్రి జిల్లా క్రికెట్ సంఘాలు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలోనే క్రీడాభివృద్ధికి తోడ్పడిన ఎర్రబెల్లి శంకర్, తాటి వెంకన్న, మల్లేశం, ఆడపా రమణయ్య, కొప్పుల సతీష్ లాంటి క్రీడాభిమానులు దేవి ప్రియను ప్రత్యేకంగా అభినందించారు.

# గాయత్రి దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం





మణుగూరు, మహా: శరన్న వరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం అమ్మవారు గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మణుగూరు పట్టణంలోని పైలెట్ కాలనీ సివిల్ ఆఫీస్ సమీపంలోని శ్రీ కనకదుర్గ ఆలయంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పండితులు సంతోష్ శర్మ, భాను శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రోచ్చారణల మధ్య వేదఘోషల నడుమ జరిగిన ఈ పూజలు ఆలయ పరిసరాలను ఆధ్యాత్మిక వాతావరణంతో నింపాయి. పూజా కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి అలంకారం, శోభాయమానమైన మండపం భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తజనసందోహంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది.

# డ్వాక్రా డబ్బులు మాయం



బూర్గంపహాడ్ మహా: బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక మేజర్ గ్రామపంచాయతీ ప్రగతి స్కూల్ ఎదురు సందులో నివసించేటువంటి పుత్తూరి వసంత డ్వాక్రా (బుక్ కీపర్) అనే మహిళ డ్వాక్రా సంఘంలో ఉన్నటువంటి మహిళల వద్ద ప్రతినెల వసూలు చేసిన డబ్బులు ఒక గ్రూపు డబ్బులు 5,96,500 రూపాయలు ఇలా సుమారు 10 గ్రూపుల వద్ద 60 లక్షలు పైగానే తీసుకున్నట్లు సమాచారం?? డ్వాక్రా గ్రూపులో జమ చేయకుండా తన సొంత ఖర్చులకు వాడుకోవడం వల్ల ఇంతవరకు డ్వాక్రా మహిళలకు అందేటటువంటి రుణం మాకు అందకపోవడంతో అనుమానం వచ్చి తనను నిలదీయగా ఆ డబ్బులు నేను కట్టలేదని నేను వాడుకున్నానని వసంత బుక్ కీపర్ సమాధానం చెప్పడంతో హవాక్కైనా గ్రూపు సభ్యులు (మహిళలు ) డ్వాక్రా వస్తుందని సంతోషంతో ప్రతి నెల క్రమం తప్పకుండా మా దగ్గర డబ్బులు ఉన్నా లేకపోయినా 5 రూపాయలు ఇంట్రెస్ట్ కి డబ్బులు తీసుకువచ్చి తనకు డబ్బులు కడితే ఇప్పుడు తాను మమ్మల్ని మోసం చేసిందంటూ వసంత ఇంటి ముందు బోరున విలపిస్తున్న మహిళలు..



# తాసిల్దార్‌కు సత్కారం

చింతకాని, మహా: చింతకాని మండలం నూతన తాహాసిల్దారిగా బాధ్యతలు చేపట్టిన బాబ్జి ప్రసాద్ కి చింతకాని మండల తెలుగుదేశం పార్టీ బృందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువుతో సత్కరించి అభినందనలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు నాన్నక రామారావు, కోశాధికారి మల్లెల సత్యనారాయణ, సీనియర్ నాయకులు గంట సత్యనారాయణ, మరియు మండల గ్రామ టిడిపి నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు ,చింత నిప్పు ఉమారావు, లగడపాటి నాగేశ్వరరావు, తాళ్లూరి రాము, బండి ప్రసాదు, కూచిపూడి సతీష్, గురజాల మాధవరావు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్యంతో మొండి వ్యాధులకు చెక్



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా: ఆయుర్వేద వైద్యంతో కొన్ని మొండి వ్యాధులకు చెక్ పెట్టవచ్చునని పలువురు ఆయుర్వేద వైద్యులు సూచించారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూలీ లైన్ ప్రభుత్వ పాఠశాల ఏరియాలో 10వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ సందర్భంగా మంగళవారం ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పలువురు వైద్యులు ఆయుర్వేదం యొక్క ప్రాముఖ్యత అవగాహన యోగా ప్రదర్శన జీవనశైలి సంబంధిత రుగ్మతల గురించి వివరించారు. చర్మరోగాలు, వాతారోగాలు, స్త్రీ సంబంధిత రోగాలు, శ్వాస, కాస అర్షరోగాలకు సంబంధించి మొత్తం 320 మంది రోగులను పరిక్షించి ఆయుర్వేద మందులు ఇవ్వటం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయుష్ యోగా ఇంస్ట్రక్టర్స్ ధ్వారా కొన్ని ఆసనాలు చూపిస్తూ వాటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. శిబిరం ముగిసిన అనంతరం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల చుంచుపల్లి యోగ ఇన్స్ట్రక్టర్ కమలా రాణి కొచ్చెర్ల టైటీసీసీ ఉమ్మడి జిల్లా వైస్ ప్రెసిడెంట్, ఆయుర్వేద డాక్టర్స్ సిబ్బంది అందరికీ సాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. నైనిక రిజ్వానా ప్రకృతి హరిత దీక్షరాలు డాక్టర్స్ అందరికి మొక్కలను బహుమతిగా ఇచ్చి ప్రకృతిపై తనకున్న ప్రేమను చాటుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ డాక్టర్ వెంకేశ్వర్ రావు, డిపిఎం డాక్టర్ మహేష్ గౌడ్, శిబిరం ఇంచార్జ్ డాక్టర్ లావణ్య, మాజీ కౌన్సిలర్ బలిశెట్టి సత్యభామ, వైద్యులు జి.అరుణ, ఉషా రాణి, సుందర్, జయ, విజయశ్రీ, శ్రీదేవి, పవని, గీతా మాధురి, ఫార్మసిస్టులు వీరయ్య, రామకృష్ణ, సంతోష్, రేణుక, సాంబశివరావు, ఎస్.ఎన్.ఓ రవి, యోగా ఇన్స్ట్రక్టర్లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
24-9-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు




# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల్లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఎస్ సి సి డబ్ల్యూ ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి కాంటాక్ట్ కార్మికులు నల్ల బ్యాడ్జీలతో జెండాలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కొత్తగూడెంలోని రైటర్ బస్తి బాబు క్యాంపులో కాంట్రాక్ట్ కార్మికులు నల్ల బ్యాడ్జిలతో జెండాలతో నిరసన చేపట్టారు. కొత్తగూడెం రీజియన్ నాయకులు నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వర్ రావు, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్ సంజీవ్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. సింగరేణి సంస్థకు వచ్చిన 6094 కోట్ల లాభాల్లో కాంట్రాక్టు కార్మికుల శ్రమ ఉందన్నారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికులు పర్మనెంట్ కార్మికులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పర్మినెంట్ కార్మికులకు 1,95,610 ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులను 5500 ప్రకటించడం అంటే కాంటాక్ట్ కార్మికులను మోసం చేయడమే అని మండిపడ్డారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ప్రాతినిత్య సంఘులు కాంట్రాక్ట్ కార్మికులకు ఏమాత్రం లాభాల వాటా పెంచడానికి ప్రయత్నం చేయలేదన్నారు. ఏదైనా చేస్తే మేమే చేయాలి అంటూ కాంట్రాక్ట్ కార్మికుల దగ్గరికి వచ్చి మీటింగ్ లు పెట్టే ఏఐటీయూసీ, ఐఎన్టియుసి నాయకులు కాంట్రాక్టు కార్మికుల పక్షాన ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కనీసం పదివేల రూపాయలైనా ఎందుకు ఇప్పించలేదో కాంటాక్ట్ కార్మికులకు సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు 20వేల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ డివిజన్ నాయకులు కరుణ సంధ్య లక్ష్మి నరసింహ రామకృష్ణ కృష్ణ పాషా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## తెగుళ్లపై అప్రమతంగా ఉండాలి

**నేలకొండపల్లి, మహా:** వరి పంటల కు వచ్చే తెగుళ్ల పై రైతులు అప్రమతంగా ఉండాలని నాట్కో రీజనల్ మేనేజర్ నరసింహారెడ్డి సూచించారు. మండలం లోని నాచేపల్లి లో మంగళవారం నాట్కో హెల్త్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ను నిర్వహించారు. వరి లో వచ్చే తెగుళ్లు వాటి నివారణ కు చర్యలు...రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పంట దిగుబడి పెంచటానికి రైతులు తెగుళ్ల నివారణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్లాంజ్ అనే ప్రోడెక్ట్ అద్భుత శిలీంద్రనాశిని ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పాము పొడ, తెగులు ఆకుమచ్చ తెగులు తో పాటు మంచి గింజ, నాణ్యత పంట దిగుబడి రావాటానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఓబులేస్, రవితేజ, ధీరావత్ రాధాకృష్ణమూర్తి తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



## వలస ఆదివాసి గ్రామంలో వైద్య శిబిరం

**మణుగూరు, మహా :** మణుగూరు పరిధిలోని వలస ఆదివాసి గిరిజన గ్రామమైన పెద్దిపల్లిలో మంగళవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గ్రామ అదివాసీలకు మలేరియా, డెంగీ జ్వారాల పై అవగాహన కల్పించారు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీటి నిల్వలను తొలగించడం, గుంతల్లో యాంటి-లార్వా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ నిశాంత్ రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ వీరాస్వామి, హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, కృష్ణ, శైలజ, వెంకటమ్మ, రోజా తదితరులు పాల్గొన్నారు.

## లకారం ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధికి ప్రణాళికలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 23 మహా:** దక్షిణ భారతదేశంలో కెల్లా అతి పెద్దదైన బౌద్ధక్షేత్రం ను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ మంగళవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి బౌద్ధక్షేత్రం ను సందర్శించారు. బౌద్ధక్షేత్రం ను అనుకుని ఉన్న చెరువు ను పర్యాటక రంగం పరంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు గురించి చర్చించారు. ఖమ్మం లోని లకారం ట్యాంక్ బండ్ తరహాలోనే అభివృద్ధి చేయాలని అందుకు తగ్గట్టుగా పనులపై సమీక్ష జరిపారు. చెరువులో బోటింగ్, వాకింగ్ ట్రాక్, జిమ్ ఏరియా, ప్లాంటేషన్, చిల్డ్రన్పార్క్ తో పాటు ఇతరత్రా అభివృద్ధి పనుల పై స్పెషల్ ఆఫీసర్ చర్చించారు. పర్యాటకులను ఆకట్టుకునేలా అభివృద్ధి ఇంకా ఏం చేయాలి అనే విషయాలను సుదీర్ఘంగా చర్చించిన అనంతరం ప్రతిపాధనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు, జెఈ లు మదీనా, రుత్విక్, సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



**బూర్గంపహాడ్, మహా:** మంగళవారం నాడు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు బూర్గంపాడు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శిం చారు.పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.నిత్యం ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.కోడిపందాలు,పేకాట,బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతీ ప్రదేశంలో "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా ప్రజలను భాగస్వాములను చేస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.గంజాయి వంటి మత్తు పదార్ధాలను అక్రమంగా రవాణా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి సేవించే ప్రదేశాలను గుర్తించి,నిత్యం అట్టి ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.

FOLLOW: @ANNTELUGU
24-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

## సింగరేణి కార్మికుల లాభాలపై టీబీజీకేఎస్ ఆగ్రహం



**మణుగూరు, మహా :** సింగరేణి కార్మికులకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను సంస్థ సాధించిన లాభాలపై తగిన వాటా అందకపోవడాన్ని నిరసిస్తూ టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు ఏరియా గనులలో నల్ల బ్యాడ్జిలు ధరించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు మాట్లాడారు, సంస్థ గణనీయమైన లాభాలను సాధించిందని, కానీ కార్మికుల కష్టానికి తగిన ఫలితం ఇవ్వబడలేదన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు యాజమాన్యంతో కుమ్మక్కై మోసపూరిత లాభాలు పంపిణీ చేస్తున్నాయని. ఇది సరి కాదన్నారు. 2023-24 సంవత్సరానికి రూ.4,701 కోట్ల లాభాల్లో రూ. 2,412 కోట్లపై 33 శాతం మాత్రమే కార్మికులకు ఇచ్చారు. 2024-25లో రూ. 6,394 కోట్ల లాభాల్లో కేవలం రూ. 2360 కోట్లపై 34 శాతం మాత్రమే లాభాల వాటా పంపిణీ చేయడం ద్వారా కార్మికులు ఆర్థిక నష్టానికి గురి అయ్యారని ఆయన ఆరోపించారు. నిరసన కార్యక్రమంలో బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్ మస్తాన్, సేవా రామాచారి, మురళీ కృష్ణ, జంగం రాజ్ కుమార్ ముకేశ్ కుమార్, కటారి ప్రసాద్, ఇమ్రాన్ నరేష్, వినయ్ కుమార్, శ్రీనివాస్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు పూజలందుకున్న గాయత్రి దేవి





**కూసుమంచి, మహా :** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ మండపాల వద్ద మంగళవారం భక్తులు వైభవంగా పూజలు చేశారు. తొమ్మిది అవతారాలు ఉండగా రెండవ రోజు గాయత్రి దేవి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. కాగా భక్తులు గాయత్రిదేవికి ఘనంగా పూజలు చేశారు. కూసుమంచి, జీళ్ళచెరువు, లోక్యతండా, రాజుపేట, జక్కేపల్లి, పెరికసింగారం తదితర గ్రామాల్లో భక్తులు అమ్మవారికి పూజలు చేశారు. కూసుమంచి గ్రామంలో దుర్గామాత ఉత్సవ గౌడ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మంగళవారం ఘనంగా పూజలు చేశారు. కూసుమంచి గ్రామంలో విగ్రహ దాత అర్వపల్లి నాగేంద్రప్రసాద్, నాగమణి దంపతులు పూజలు చేశారు. అత్యంత భక్తీ శ్రద్ధలతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు సజావుగా సాగాలని, ఆ అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా మీ అందరికీ ఉండాలని అమ్మవారిని వేడుకుంటున్నా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మంద నాగులు, మంద రాంబాబు, మంద నాగేశ్వరరావు, మంద చంద్రశేఖర్, ప్రసాద్, అర్వపల్లి సాయి, అర్వపల్లి ఉదయ్, నరేష్ మల్లేష్, ఉపేందర్, మంద పెద్ద వెంకన్న, మంద చిన్న వెంకన్న తాళ్ల పల్లి ఉపేందర్, మధు, మోహన్ రావు, జానకి రామ్, సుమన్, నగేష్, వీరస్వామి గౌ,డ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 23 మహా:** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం అమ్మవారు గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పైనంపల్లిలో స్ఫూర్తి యూత్ ఫౌండర్స్ ఆధ్వర్యంలో ఆలయంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రోచ్చారణల మధ్య వేదఘోషల నడుమ జరిగిన ఈ పూజలు ఆలయ పరిసరాలను ఆధ్యాత్మిక వాతావరణంతో నింపాయి. పూజా కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి అలంకారం, శోభాయమానమైన మండపం భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తజనసందోహంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. ఈ కార్యక్రమంలో నరేష్, రామయ్య, వంశి, సుమంత్, పవన్, వీరబాబు, హనీఫ్,ఫయాజ్, షేక్ సమీర్, సల్మాన్, రాఖీ పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి శానిటేషన్‌పై ప్రజల్లో ఆగ్రహం

## పనుల నిర్వహణలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం..

## వైద్యాధికారుల నిర్లిప్త వైఖరిపై తీవ్ర విమర్శలు







**మణుగూరు మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ కేంద్ర బిందువైన మణుగూరు ఏరియా 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్ పరిస్థితులు అధ్వానంగా మారాయి. ఆసుపత్రి ఆవరణలో శుభ్రత లేకపోవడం, టాయిలెట్లలో మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల జనరల్ వార్డుల్లో చేరిన రోగులు, వారి సేవకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రి ఆవరణలోని పరిసరాలు అపరిశుభ్రం తో పాటు పిచ్చి మొక్కలు చెత్తాచెదారం పెరిగిపోతున్నా పట్టించుకునే నాధుడే లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రిలో పెరిగిపోతున్న అపరిశుభ్రత కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని రోగులతోపాటు ఆసుపత్రిని సందర్శించే సందర్శకులు ఆందోళన చెందుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసిన శానిటేషన్ కాంట్రాక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని రోగులు, ప్రజలు డిమాండ్ చేశారు. అదే విధంగా వైద్యాధికారులు ఈ సమస్యలను పట్టించుకోక ్పోవడంపై మండి పడుతున్నారు.మణుగూరు ఏరియా వంద పడకల ప్రభుత్వాసుపత్రి లో సానిటేషన్ పనులు అధ్వాన్నంగా ఉన్నాయన్న విమర్శల నేపథ్యంలో మంగళవారం రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఆసుపత్రిని సందర్శించారు. ఇందులో భాగంగా వార్డులు వార్డులలోని రోగులకు ఏర్పాటుచేసిన టాయిలెట్స్ ను బాత్రూంలను పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణ మొత్తం సందర్శించి శానిటేషన్ జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా మండలి సభ్యులు అధ్వానంగా నెలకొన్న శానిటేషన్ నిర్వహణ పనులపై మండిపడ్డారు. ఆసుపత్రి అనేది ప్రజలకు ఆరోగ్య భద్రతను అందించాల్సిన ప్రదేశం. కానీ ఇక్కడ శానిటేషన్ లేకపోవడం ప్రజా ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో మహిళా మండలి ఆధ్వర్యంలో ఆందోళనలు తప్పవని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా నాయకులు పూనెం సరోజ, ఎండీ షబానా, కోరి శ్యామల, బొడ్డు సౌజన్య, రెడ్డిబోయిన రేణుక, దేరంగుల సుజత, డాకూరి సౌజన్య, బడిశా పార్వతి తదితరులు పాల్గొని ఆసుపత్రి శానిటేషన్ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.

## సింగరేణి లాభాల వాటాలో మోసం




**మణుగూరు, మహా :** సింగరేణి కంపెనీ లాభాల నుంచి కార్మికులకు తగిన వాటా ఇవ్వడంలో ప్రభుత్వం, యాజమాన్యం మోసం చేసిందని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచ్ ఖండించింది. ఈ మేరకు బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ మంగళవారం విలేకరులతో మాట్లాడారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 19న అన్ని ఏరియాల జీఎం ఆఫీసుల ముందు ధర్నా కార్యక్రమాలను నిర్వహించామని. అనంతరం సెప్టెంబర్ 20న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ కొమిరి రాజ్ కుమార్ లు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని సింగరేణి లాభాలపై 35 శాతం వాటా, స్ట్రక్చర్ అండ్ సీఎండీ స్థాయిలో డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్ ను సంప్రదించాలని సూచించారన్నారు. కానీ ప్రభుత్వం గుర్తింపు కార్మిక సంఘంతో చర్చలు జరపకుండానే ఏకపక్షంగా లాభాల వాటాను ప్రకటించిందని ఆరోపించారు. ఈ పద్ధతిని ఏఐటియుసి ఖండిస్తోందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 4701.3 కోట్ల లాభాల్లో 2412.29 కోట్లను వాస్తవ లాభాలుగా ప్రకటించి 33 శాతం (796.06 కోట్లు) కార్మికులకు చెల్లించారనీ. 2024-25లో 6394 కోట్ల లాభాల్లో కేవలం 2360 కోట్లను మాత్రమే వాస్తవ లాభాలుగా చూపించడం ద్వారా 52 కోట్లను కార్మికులకు కోత జరిగిందన్నారు. సమావేశంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ రాంనరసయ్య, ఆఫీస్ బేరర్ ఆవుల నాగరాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ కాన్పుల సంఖ్య పెంచాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 23 మహా:** ప్రభుత్వ హాస్పిటల్ లో కాన్పుల సంఖ్య ను మరింత పెంచాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్. కె. రాజశేఖర్ గౌడ్ సూచించారు. నేలకొండపల్లి, బోదులబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఐసీడీఎస్ సిబ్బంది తో మంగళవారం ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం హాస్పిటల్ లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. ప్రసవాల సంఖ్య ను పెంచేందుకు వారిలో చైతన్యం తీసుకరావాలని సూచించారు. ఈ నెలలో డెలివరి కావాల్సిన 35 మందిని, ఉన్నారని వారిలో కనీసం 10 మంది ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరి లో కాన్పులు జరిగేలా చూడాలని అన్నారు. సాధారణ ప్రసవాలు జరిగేలా 'వైద్యులు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రవేట్ హాస్పిటల్స్ వైపు. వెళ్లవద్దని సూచించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రత్యేక దృష్టి సారించి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. ఇందు కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీయం అండ్సెచ్వి డాక్టర్.చందు నాయక్,పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్, వైద్యాధికారులు డాక్టర్ మంగళ, శ్రావణ ్జమార్, యం.డీ.సన, బీ.గౌతమ్, ఐసీడీఎస్ ఏసీడీపీవో రత్నకుమారి, సూపర్వైజర్లు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# పాస్ పుస్తకాలు ఇస్తామని నిలువు దోపిడి

## కోట్లలో వసూల్ చేసిన ముఠా

- నకిలీ పాస్ పుస్తకాలు తయారి.. రైతులకు ఇస్తున్న ముఠా సభ్యులు
- ఐదుగుర్ని అరెస్ట్ చేసిన కూసుమంచి పోలీసులు

**కూసుమంచి, మహా:** భూ సమస్యలను పరిష్కరిస్తామని, భూమి పాస్ పుస్తకాలు ఇస్తామని చెప్పి అమాయక రైతుల వద్ద నుంచి కోట్ల రూపాయలను దండుకుని నకిలీ పాస్ పుస్తకాలు ఇస్తున్న ముఠాను అరెస్టు చేసినట్లు కూసుమంచి ఎస్ఐ నాగరాజు మీడియాకు తెలిపారు. మంగళవారం కూసుమంచి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో పాటు బయ్యారం, పాల్వంచ, సారపాక చెందిన నలుగురితో పాటు నకిలీ పాస్ పుస్తకాలు చేసిన ఖమ్మంకు చెందిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందిన కొంతమంది రైతులకు పట్టాదారు పాస్ బుక్స్ ఇప్పిస్తామని, డబ్బులు తీసుకొని నకిలీ పట్టాదారు పాస్ బుక్స్ తయరు చేసి ఇచ్చారని జక్కేపల్లి గ్రామానికి చెందిన కళ్ళెం అంజిరెడ్డి అనే రైతు ఇటీవలే కూసుమంచి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన కూసుమంచి ఎస్ఐ నాగరాజు తన సిబ్బందితో విచారణ చేపట్టారు. నకిలీ పాస్ పుస్తకాలు అని తెలడంతో మంగళవారం తెల్లవారుజామున గంగాబండతండ ఫ్లై ఓవర్ దగ్గర నకిలీ పాస్ పుస్తకాల తయారీ చేస్తున్న ఐదుగురు ముఠా సభ్యులు వెళ్తున్నారనే సమాచారం మేరకు కూసుమంచి పోలీసులు ఐదుగుర్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. నిందుతుల నుండి టీఎస్28 కె 8811 మహింద్రా థార్ కారు, టీజీ 28 3779 గల ఇర్టిగా కారు రెండు



కార్లు,10 నకిలీ పట్టాదారు పాస్ బుక్స్ స్వాదినం చేసుకునట్లు తెలిపారు. జక్కేపల్లి గ్రామానికి చెందిన కొత్త జీవన్ రెడ్డి, గార్ల బయ్యారం, మహబూబాద్ జిల్లా ప్రస్తుతం సాయిగణేష్ నగర్, ఖమ్మంలో ఉంటున్న కొండూరి కార్తీక్, టిచర్స్ కాలనీ, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చెందిన పారిపత్తి సాయి కుశాల్, ఇందిరా నగర్ కాలనీ, లక్ష్మీదేవిపల్లి చెందిన జక్కపల్లి వరప్రసాద్ లను అరెస్టు చేసినట్లు తెలిపారు. అలాగే ఖమ్మంలోని బొక్కలగడ్డ, మంచికంటి నగర్ కు చెందిన నందమూరి లక్ష్మన్ రావు (ప్రస్తుతం మసీద్ ఏరియా%ూఖ% ప్రింటింగ్స్, సారాపాక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) ను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# మద్దెల సేవలు అభినందనీయం



**కొత్తగూడెం బ్యూరో, మహా:** ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్ని రంగాలలో సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రముఖ సినీ నటుడు సమీర్, ప్రఖ్యాత వరుణ్ డెవలపర్స్ రియల్ ఎస్టేట్స్ అధినేత రమేష్ నాయుడు అన్నారు. ఏ వన్ బిజినెస్ ఎంటర్ ప్రిన్యూర్ అవార్డ్సు2025( సెకండ్ ఎడిషన్)అభినవ ఆర్ట్స్ అకాడమీ అధినేత అభినవ్ సారధ్యంలో హైదరాబాదులోని మాదాపూర్ లోని ఆశ్రయ్ కన్వెన్షన్ హాల్లో వైభవంగా జరిగిన అవార్డ్స్ ప్రధానం కార్యక్రమంలోకొత్తగూడెం కళామతల్లి ముద్దుబిడ్డ బహుముఖ ప్రజ్ఞాశాలి కవి సినీ గీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివ కుమార్ ను మెగా మల్టీ టాలెంటెడ్ సెలబ్రిటీ ఆఫ్ -2025 ఉత్తమ సేవా రత్న అవార్డుతో ఘనంగా సత్కరించి మేమెంటోను సర్టిఫికెట్ను ప్రధానం చేశారు.సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ జన్మ ఎంతో ఉత్తమమైనదని ఆ జన్మకు సార్ధకతగా బహుముఖ ప్రజ్ఞాశాలి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ విద్య సాంస్కృతిక కళా ఆధ్యాత్మిక రంగాలతో పాటు దళితుల చైతన్యం భారతరత్ అంబేద్కర్ ఆశయాల సాధన సామాజిక సేవా రంగాలలో గత 40 సంవత్సరాలుగా అందిస్తున్న విశిష్టమైన సేవలు ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. అంతేకాకుండా బాబా సాహెబ్ అంబేద్కర్ మదర్ తెరిసా గురజాడ శ్రీశ్రీ మెగాస్టార్ చిరంజీవి లాంటి మహనీయుల ఆశయాల సాధన కోసం పే బ్యాక్ టుద సొసైటీకి కట్టుబడి తన జీవితంలో 60 శాతం సమాజంలోని పేద వర్గాలకు అట్టడుగు వర్గాలకు అవసరత ఉన్నవారికి వ్యాధిగ్రస్తులకు చేయూతనిస్తూ సేవలు అందించడం ఎంతో చారిత్రాత్మకమైనవని వారి విశిష్ట సేవలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రముఖ సినీ బుల్లితెర నటుడు సమీర్, ప్రఖ్యాత అరుణ్ డెవలపర్స్ రియల్ స్టేట్స్ అధినేత రమేష్ నాయుడులు ఉద్ఘాటించారు. ఈ అద్భుతమైన అవార్డు కార్యక్రమంలో సమీర్, రమేష్ నాయుడు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, అభినవ్ లతోపాటు, చాముండేశ్వరి అనుగ్రహ పీఠం పీఠాధిపతి బ్రహ్మర్షి శ్రీ కృష్ణ చాముండేశ్వర మహర్షి, శ్రీ సాయి అసోసి యేట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కెవి నాగలక్ష్మి, ఈవెంట్ మేనేజర్ అభినవ్, సినీ నటులు, ఆజాద్ ఫౌండేషన్ అధినేత అప్సర్ ఆజాద్, లిటిల్ హార్ట్స్ మూవీ ఫేమ్ బేబీ నజ్రీన్, సినీ నటులు చిత్రపురి సొసైటీ కార్యదర్శి తాండూర్ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో బతుకమ్మ సంబరాలు




**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం గోలియ తండా శ్రీ కోదండరామాలయం ఆలయం ప్రాంగణంలో ప్రతి ఏడు నిర్వహించే బతుకమ్మ సంబరాలు సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నట్లు ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్ నాయక్ విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం గతంలో సర్పంచ్ గా ఉన్నప్పుడు బతుకమ్మ సంబరాలు రెండు గ్రామపంచాయతీ సర్పంచులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించే వారమని 2023 సంవత్సరం నుంచి టేకులపల్లి సర్పంచ్ నిర్వహణ ఖర్చు నావల్ల కాదనడంతో నేనే నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం నుంచి నిధులు ఎప్పుడు రాలేదని సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు కావున ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించాలంటే ఎవరైనా తమతో పాటు ఖర్చులు సమకూర్చి నిర్వహించుకోవచ్చని లేని పక్షాన తమ సామర్థ్యం మేరకు నిర్వహించుకుంటామని బోడ మంగిలాల్ తెలిపారు.

## ఉరేసుకొని మిషన్ భగీరథ కార్మికుడు ఆత్మహత్య



**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన మిషన్ భగీరథ స్కీమ్ కార్మికుడు చందనబోయిన గాంధీ (32) ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత రెండు రోజులుగా జీతాలు సకాలంలో ఇవ్వడం లేదని ఎల్ అండ్ టి కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చి.. మిషన్ భగీరథలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారు. కాగా మంగళవారం ఉదయం వరకు సమ్మెలో పాల్గొన్న చందనబోయిన గాంధీ (32)అనే సమ్మె నుండి ఇంటికి వెళ్లి ఊరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా సమ్మెలో ఉన్న తోటి కార్మికులు ఇప్పటి వరకు తమతో సమ్మెలో ఉన్న గాంధీ వేతనాలు సరిగా అందడం లేదన్న వేదనతో ఉరి వేసుకొని చనిపోయాడని తోటి కార్మికులు చెబుతున్నారు. కాగా మృతుడికి భార్య ఇద్దరు బాలికలు ఉన్నారు. ఎల్ అండ్ టి కార్మికులు గాంధీ మృతదేహంతో పాలేరు మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని, వెంటనే జీతాలు చెల్లించాలని ధర్నా చేపట్టారు. కూసుమంచి ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకుని మృతిని కుటుంబ సభ్యులతో మాట్లాడి ఒప్పించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం లోని బోడు పరిధిలోని సంపత్ నగర్, పాతర్ల గడ్డలో పోలీసులు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేశారు. మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో బోడు ఎస్ఐ పి. శ్రీనివాస్ రెడ్డి బృందితో కలిసి ముమ్మరం గా వాహన తనిఖీలు చేస్తూ చుట్టు పక్కల ఉన్న ప్రాంతాలను జల్లెడ పట్టారు.రహదారిపై వస్తున్న ప్రతి యొక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాహనదారుల లైసెన్సులను పరిశీలించారు.వాహనదారుడు బయటకు వచ్చేటప్పుడు తమ వాహనంకు సంబందించిన ధ్రువపత్రాలను వెంట తీసుకోని రావాలని వాహనదారులకు పోలీసులుసూచించారు.అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ఆపి వారి వివరాలను అడిగి తెలుసుకొని ఆధార్ కార్డు, వాహన పత్రాలు పరిశీలించారు. ఈతనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కోసం కూపన్లు పంపిణీ

**చింతకాని,మహా:** మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం చింతకాని ఎస్ఐ వీరేందర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు మధ్య రైతులకు యూరియా కూపన్ల పంపిణీ చేశారు. అనంతరం రామకృష్ణాపురం గ్రామంలో రైతులకు ఒక యూరియా కట్ట చొప్పున 110 కట్టలు అధికారులు అందజేశారు.




FOLLOW: @ANNTELUGU
24-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# వీడని వర్షం

- చిక్కటి పడితే.. చినుకు ఆగదు..
- కూసుమంచి మండలంలో ఐదవరోజు కురిసిన వర్షం
- అలుగు పారుతున్న చెరువులు.. పొంగిపొర్లుతున్న పాలేరు అలుగు





**కూసుమంచి, మహా:** చిక్కటి పడుతుంటే చాలు.. ఆకాశంలో మార్పులు వస్తున్నాయి. కారు మబ్బులు అలుముకుంటున్నాయి. ఉరుములు, మెరుపులతో ఆకాశం దద్దరిల్లుతుంది.. ఈదురుగాలులతో చెట్లు విరిగిపడుతున్నాయి. పంటలు వరిగిపోతున్నాయి.. సాయంత్రం 5గంటలైదంటే చాలు.. వాన ఆగడం లేదు.. గంట కొట్టినట్లు గానే వర్షం ఉరికోస్తుంది.. అతి భారీ వర్షం కురుస్తోంది.. ఇలా ఒక్క రోజు రెండు రోజులు కాదు.. ఐదు రోజులుగా అదే పరిస్థితి. కూసుమంచి మండలంలో ప్రతి రోజు సాయంత్రం భారీ వర్షం కురుస్తోంది. ప్రతి రోజు లాగే మంగళవారం సాయంత్రం కూడా భారీ వర్షం కురిసింది. సాయంత్రం ప్రారంభమైన వర్షం అర్ధరాత్రి వరకు వాన వీడటం లేదు. దంచికొడుతుంది.

### అలుగులు పారుతున్న చెరువులు

గత పది రోజుల నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కూసుమంచి మండలంలోని పలు చెరువులు, వాగులు,కుంటలు అలుగులు పారుతున్నాయి. జీళ్ళచెరువు, నేలపట్ల, చేగొమ్మ, కూసుమంచి లోని పెద్ద చెరువులు అలుగులు పారుతున్నాయి.

### పొంగిపోర్లుతున్న పాలేరు జలాశయం

ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం పాలేరు జలాశయంకు వరద ఉధృతి క్రమేపి పెరుగుతూ వస్తోంది. సోమవారం రాత్రి మండలంలో, ఎగువునా కురిసిన వర్షానికి పాలేరు జలాశయంకు భారీగా వరదనీరు వచ్చి చేరింది. దీంతో పాలేరు జలాశయం 23అడుగుల పూర్తి స్థాయి నీటిమట్టంకు గాను 24.5 అడుగులకు చేరడంతో జలాశయం అలుగు పొంగిపొర్లుతుంది. 10వేల క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో ద్వారా వస్తుండగా 10వేల క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తున్నాయి.

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న జనం..

గత కొద్ది రోజులుగా వరుణుడు ప్రజలపై, పల్లెల పై తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. చీకటి పడిందంటే చాలు వరుణుడు తన తీవ్రరూపం దాల్చే ప్రయత్నం చేస్తున్నాడు. భారీ వర్షం కురుస్తోంది. ప్రతి రోజు సాయంత్రం, రాత్రి వర్షం కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు నిలిచిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే చిరు వ్యాపారులు, కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. రోజు వర్షం పడటంతో పశువులు, జీవాలు రోగాల భారీన పడి చనిపోతున్నాయి..

### వందల ఎకరాల్లో పంట నష్టం..

గత నెల రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో రైతులు సాగు చేసిన పంటలు దెబ్బతింటున్నాయి. ఈదురుగాలులతో చెరకు, మిర్చి, పత్తి పంటలు నెలపై పడిపోతుంది. పత్తి, పెసర, పూలు తదితర పంటలు వేర్లు కుళ్ళిపోతున్నాయి. పంటలు ఎర్రబారీ పోయి వాడి పోతున్నాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

## గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి



**జూలూరుపడు, సెప్టెంబర్ 23, (మహా):** ఎడతెరిపిలేని వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా గ్రామాలలో విష జ్వరాలు ప్రబలుతున్నందున, గ్రామాల వారిగా వెంటనే ప్రభుత్వ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, రోగులకు చికిత్స అందించాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా మండల వైద్యాధికారిని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలోని ప్రజలు విష జ్వరాలతో ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తే, అనేక రకాల పరీక్షలతో వేలాది రూపాయలు దోచుకుంటున్నారని తెలిపారు. అందు వలన గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, రోగులకు వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి, మందులు పంపిణీతోపాటు, విష జ్వరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అదే విధంగా జూలూరుపాడు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో ఖాళీ పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం వేడుక



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం రాంపురం పంచాయతీలోని పాతతండా గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం వేడుకలు ఘనంగా నిర్వహించారు సిడిపిఓ కేఎం తార హాజరై తల్లులకు చిరుధాన్యాలు ఉపయోగించి అనుబంధ ఆహార వంటకాలు తయారుచేసే ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు... 6 నెలల చిన్నారులకు అన్న ప్రసన్న వేడుక సామూహిక సీమంతాలు కార్యక్రమం జరిపించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి నిర్మల, అంగన్వాడి టీచర్ అంతోటి లీలబాయ్, బర్మావత్ మంగ, రావులమ్మ ,కౌసల్య, అనసూర్య, శ్రావణి, సావిత్రి, దేవి శ్రీదేవి బాజీ భాయ్, సునీత తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం అందజేత



**బూర్గంపహాడ్ మహా:** బూర్గం పహాడ్ ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్, అసోసియేషన్ లోని ఎవరైనా సభ్యుడు మరణిస్తే అతని కుటుంబంలోని పిల్లలకు ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందిస్తున్నారు. మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బిజ్జం కృష్ణారెడ్డి నాలుగు సంవత్సరాల క్రితం ట్రాక్టర్ యాక్సిడెంట్లో మరణించడం జరిగింది. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్, శక్తి డిజి ప్రెస్ అధినేత మధుసూదన్ రెడ్డి ల సహకారంతో, మంగళవారం ఇద్దరు పిల్లలకి కలిపి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు, ఈ కార్యక్రమంలో బూర్గం పహాడ్ మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దాసరి బాలకృష్ణ, సెక్రటరీ ఆవుల వెంకట రమణారెడ్డి, ట్రెజరర్ మేడి శేషగిరి, జిల్లా కన్వీనర్ పంపన రమేష్, మరియు నుసుం వెంకట కోటిరెడ్డి, జె రాంగోపాల్ రెడ్డి, కొప్పుల నాగరాజు,కొప్పుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్సిలో చర్మవ్యాధులపై అవగాహన

**ముదిగొండ సెప్టెంబర్ 23 మహా:** మండల కేంద్రమైన ముదిగొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సి)లో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా చర్మవ్యాధులపై మంగళవారం అవగాహన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా చర్మవ్యాధుల నిపుణులు తులసి జారే (ప్రొఫెసర్,హెచ్ఓడి డేర్మటాలజీ) రోగులను పరీక్షించి చర్మవ్యాధులపై తగు సూచనలు చేసి ఉచితంగా మందులను అందజేశారు.ఈకార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి అంకం అరుణాదేవి,ఆయుష్ హోమియో వైద్యాధికారి నస్రీన్ జోహాన్,సిహెచ్ఓ మధుసూదన్ రావు, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డిబోయిన రామారావు, సూపర్వైజర్స్ లత,పద్మావతి,స్టాఫ్ నర్స్ కుమారి, శారద తదితరులు పాల్గొన్నారు.



## బోడు ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం బోడు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పీ.శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు నేలవెలి నరసింహారావు, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి అరవ వెంకటేష్, ఇక్కడి నుండి బదిలీపై వెళ్లిన శ్రీకాంత్ ను సాల్వాతో సత్కరించారు.





# మణుగూరులో ఇష్టారాజ్యంగా ఇసుక రాంపుల నిర్వహణ

- లారీల అధిక వేగంతో ప్రమాదాలు
- ఆందోళనలో ప్రజలు..
- సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్..

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో టీజీ ఎండీసీ ఆధ్వర్యంలోని ఇసుక రాంపుల నిర్వహణ ఇష్టారాజ్యంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇసుక లారీలు నిర్లక్ష్యంగా రాకపోకలు సాగిస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రవాణా క్రమాన్ని నియంత్రించడానికి సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టకపోవడంతో ఇసుక రాంపుల రవాణా అక్రమాలకు వేదికగా మారిందని రాజకీయ పార్టీల నేతలు ఆరోపణలు చేస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుక లారీలు గోదావరి నది తీరం నుండి చిన్నరాయిగూడెం కమలాపురం టిడిపి సెంటర్ల మీదుగా రాకపోకలు సాగిస్తుండడం ఆయా గ్రామాల ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇసుక లారీలు నిర్లక్ష్యంగా అధిక వేగంతో రాకపోకలు చేస్తూనే ఉన్నా ఎవరు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు దారితీస్తోంది. ఒక్క వే బిల్ ద్వారా ఒక్క లారీ రెండు లేదా మూడు ట్రిప్పులు ఇసుక రవాణా చేస్తున్నారాన్న ఆరోపణలకు లారీల వేగమే నిదర్శనం అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధిక లోడ్,



అధిక వేగం కారణంగా పట్టణ రోడ్లపై ట్రాఫిక్ అంతరాయం రోజు రోజుకి తీవ్రమవుతోంది. ఇసుక లారీల అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ పలు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఇటీవలే ఒక లారీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో కమలాపురం గ్రామంలో విద్యుత్కు అంతరాయం ఏర్పడి అంధకారమైంది, రెండు రోజుల క్రితం మరో వాహనం ఓ గొర్రె పిల్లను ఢీకొనగా అది అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనలతో ప్రజలు వారి భద్రత విషయంలో భయం భయం చోటు చేసుకుంటుంది. ఇప్పటికైనా ఇసుకరాముల నిర్వహణ ధార లారీల అక్రమాలను, ఆగడాలను సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రాజకీయ నేతలు, ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే నియంత్రణ చర్యలు చేపట్టాలని, రాత్రి రవాణాకు పరిమితి విధించడం, వాహనాల సరైన లైసెన్స్, వే బిల్ తనిఖీ, రాంపుల నిర్వాహకుల పర్యవేక్షణలో కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం ఇలానే కొనసాగితే మరిన్ని ప్రమాదాలు తప్పవని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పత్తి కొనుగోలు పారదర్శకంగా జరగాలి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** జిల్లావ్యాప్తంగా పత్తి కొనుగోలు పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, ప్రణాళిక, రవాణా పోలీస్ శాఖలతో పత్తి కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పత్రిక కొనుగోలు పూర్తిస్థాయిలో పారదర్శకంగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వ విధానాల ప్రకారం న్యాయమైన మద్దతు ధర పొందేలా ప్రతి అధికారి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 1,72,937 ఎకరాలలో పత్తి పంట సాగు జరిగిందని, 26 లక్షల 56,14 0 క్వింటాళ్ల పత్తి దిగుబడి కానున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని పేర్కొన్నారు. 2025–26 గాను పత్తికి మద్దతు ధర 8110 ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. పత్తి కొనుగోలు చేపట్టడానికి గాను సీసీఐ క్రింద ఆరు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో తూకం విషయంలో ఎటువంటి లోపాలు లేకుండా, రైతు ఇచ్చిన పత్తి బరువును కచ్చితంగా నమోదు కావాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న వే బ్రిడ్జి లను తనిఖీ చేయాలని తూనికలు కొలతల శాఖల అధికారులను ఆదేశించారు. రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా సకాలంలో జరగాలని ఇందుకోసం పారదర్శక వ్యవస్థను అమలు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, వసతి, గోదాములు, తేమ పరీక్షించే యంత్రాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, తూనికలు కొలతలు శాఖాధికారి మనోహర్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, సంబంధిత శాఖల అధికారులు మిల్లర్లు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచార వ్యూహాలు తదితర అంశాలపై చర్చ జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో వైద్యాధికారుల సహకారంతో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స కౌన్సెలింగ్ అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని డీ–అడిక్షన్ సెంటర్ ద్వారా అవసరమైన చికిత్స అందించాలని తెలిపారు. సమావేశంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, ఇంటర్మీడియట్ అధికారి వేంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి జయలక్ష్మి, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.